## మదర్సా పనులను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 22/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మదర్స అబ్బాసి యా అణువరూల్ ఉలూమ్ లో చేపట్టిన అభివృద్ధి పనులను మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మున్సిపల్ కమి షనర్ జగ్జీవన్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ కృషితో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా రెండు లక్షల రూపాయలు మంజూరైన నేపథ్యం లో చేపడుతున్న అభివృద్ధి పనులు అంతిమ దిశకు చే రుకున్నాయి. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు సయ్యద్ గఫార్, చంద్రయ్య, శ్రీధర్ గుప్తా, డిసిసి ఉపా ధ్యక్షుడు మంచిర్యాల విద్యాసాగర్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్,మదర్స కమిటీఅధ్యక్షుడుఎజాజ్ మస్రూర్, కమిటీ ఉపాధ్యక్షుడు మునీర్, పప్పు వెంకటేశం, నాయ కులు మహమ్మద్ అబ్దుల్ రఫీక్, శంకర్, శ్యాంసుందర్, ప్యాలాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 22/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మునిసిపల్ కేంద్రంలోని రెండవ వార్డు లో రెండవ వార్డ్ కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రే షన్ కార్డులను మంగళవారం అందచేశారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమా నికి పెద్ద పీటవేస్తూ,అర్హులైన ప్రతికుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మంచిర్యాల విద్యాసాగర్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మునిసిప ల్ కౌన్సిలర్లు సయ్యద్ గఫార్, చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రఫీక్ తహసిల్ కార్యాలయ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## నూతన సీసీ పనులు ప్రారంభం




కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 22/ అక్షరం న్యూస్: మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎల్లారెడ్డి ఎమ్మె ల్యే మదన్మోహన్ రావు ఇచ్చిన హామీ మేరకు మంగళ వారం మునిసిపల్ పరిధిలోని ఏడవ వార్డు ముదిరాజ్ సంఘంలో నూతన సీసీ పనులను మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్ పర్సన్ భాగ్యవతి ప్రారంభించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడవ వార్డు అ భివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నామని, స్థానికఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహాయ సహకారాలతో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా ఐదు లక్షల రూపాయలు మంజూరు అ య్యాయని తెలిపారు.నిధుల మంజూరుకు సహకరించి న ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో మునిసిపల్ కమిషనర్ జగ్జీవన్, సొసైటీ వైస్ చై ర్మన్ ప్రశాంత్ గౌడ్, మునిసిపల్ కౌన్సిలర్లు సిద్ధి శ్రీధర్ గు ప్తా, చంద్రయ్య, సయ్యద్ గఫార్, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్లు పప్పు వెంకటేశం, చిటిమెల్ల అరుణ, డిసిసి ఉ పాధ్యక్షుడు మంచిర్యాల విద్యాసాగర్, మొహమ్మద్ అ బ్దుల్ రఫీక్, శ్యామ్ సుందర్, ప్యాలాల రాములు తదిత రులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కు 2 లక్షలు అందజేత

మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 22/ అక్షరం న్యూస్ –:

గాయత్రి బ్యాంకు ఖాతాదారులైన బుధారపు వెంకటేష్ ప్రమాదవశాత్తు మరణించగా, మృతుడుకి గాయత్రి నిర్బయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా మంజూరైన 2 లక్ష రూపాయల ప్రమాద భీమా చెక్కును అతడి తల్లి బుదారపు సత్తమ్మకు మంగళవారం మంచిర్యాల డిప్యూటీ మేయర్ సల్ల రమ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంచిర్యాల బ్రాంచి మేనేజర్ కేలేటి ప్రవీణ్ మాట్లాడుతూ రైతులకు 10.50% సంవత్సరం చొప్పున వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నామని తెలిపారు. మంచిర్యాల పరిసర గ్రామాలలో బ్యాంకింగ్ కరెస్పాండెంట్లను నియమించడం ద్వారా పెన్షనర్లు మరియు ఇతర ఖాతాదారులు బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను అందుబాటులోకి తెచ్చామన్నారు. వినియోగదారులకు 24 గంటలు ఏ.టి.ఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా మంచిర్యాల మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నామన్నారు. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ॥ 8,600/- తో ఋణాలను అందిస్తున్నామన్నారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో మరియు జిరాక్సును బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామన్నారు. వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని, అలాగే కిసాన్ వికాస్ పత్రాలు మరియు పోస్టుఆఫీస్ డిపాజిట్లపై కూడ కేవలం 0.83 పైసలకే అనగా 10% రేటుకి ఋణాసౌకర్యం అందిస్తున్నామని వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవలసింది గా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆఫీసర్ ఎస్. జ్యోతి, జూనియర్ ఆఫీసర్స్ పి. సాయికుమార్ డి. రాజశేఖర్ లు పాల్గొన్నారు.



# నియర్ బై ఏరియా క్రీడా పోటీలు ప్రారంభం





మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 22/ అక్షరం న్యూస్ –:

?సింగరేణి మందమర్రి ఏరియాలో ఉత్సాహంగా ప్రారంభమైన 'నియర్ బై ఏరియా' క్రీడా పోటీలు స్థానిక సింగరేణి హై స్కూల్ ఆవరణలోని యోగా హాల్ వేదికగా మంగళవారం 'నియర్ బై ఏరియా' బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ మరియు బాల్ బ్యాడ్మింటన్ పోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రీజియన్ ఏజిఎం ఆర్ వి ఎస్ ఆర్ కె.ప్రసాద్, ఏఐటియుసి మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ హాజరై, పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ప్రశాంతమైన వాతావరణంలో, పూర్తి క్రీడా స్ఫూర్తితో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో విజయం సాధించి, త్వరలో రామగుండం రీజన్ పరిధిలో జరగబోయే కంపెనీ స్థాయి పోటీలకు ఎంపికవ్వడమే కాకుండా.. బహుమతులు సాధించి బెల్లంపల్లి రీజన్ పేరును నిలబెట్టాలని క్రీడాకారులకు దిశా నిర్దేశం చేశారు. మరో ఆరు నెలల్లో ఉద్యోగ విరమణ పొందనున్న సంస్థ ఉద్యోగులు ములకలపల్లి వెంకటేశ్వర్లు, సిహెచ్. అశోక్ లను ఈ సందర్భంగా అధికారులు, యూనియన్ నాయకులు మరియు క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. వీరు సింగరేణి సంస్థకు, క్రీడా రంగానికి అందించిన సేవలను అధికారులు కొనియాడారు. ?ఈ క్రీడా వేడుకలో డబ్ల్యూ.పి.ఎస్ జి.ఏ గౌరవ కార్యదర్శి కార్తీక్, స్పోర్ట్స్ సూపర్వైజర్ సిహెచ్. అశోక్, జీఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి. రమణ, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ సాక శీను, బాడీ బిల్డింగ్ మరియు బాల్ బ్యాడ్మింటన్ కెప్టెన్లు ములకలపల్లి వెంకటేశ్వర్లు, పెద్దపల్లి బానయ్యలతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వృద్ధాశ్రమానికి ఆర్థిక సహాయం ఆదిత్య మల స్పెషాలిటీ యజమాన్యం

•ఆశ్రమానికి అండగా ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ల బృందం



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జమ్మికుంటలోని ఆదిత్య మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం సాయిరామ వృద్ధాశ్రమంలోని ఆశ్రమవాసులకు ఆర్థిక సహాయం అందించింది. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆశ్రమానికి అన్ని విధాలుగా ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉంటుందని అన్నారు. ఆశ్రమాన్ని సందర్శించిన ఆసుపత్రి యాజమాన్యం వృద్ధులకు అందిస్తున్న సేవలను పరిశీలించి, సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా ఆశ్రమవాసులకు ఆర్థిక సహాయం అందించిన ఆదిత్య మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యానికి సాయిరామ వృద్ధాశ్రమం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధుల పట్ల చూపుతున్న అభిమానానికి, సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్యశాల అభివృద్ధికి భగవంతుని ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని, భవిష్యత్తులోనూ ఆశ్రమవాసులపై ఇదే ఆదరణ కొనసాగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎస్ఎంఎస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, అధ్యక్షులు, మేనేజర్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలి

•ఎస్సై సనత్ సనత్ రెడ్డి



పెద్దపల్లి ఓదెల సెప్టెంబర్ 22 అక్షరం న్యూస్

పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలోని జరుపుకోవాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా మంగళవారం వీడియోతో మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. నిమజ్జన శోభాయాత్రలో నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.శోభాయాత్ర సందర్భంగా డీజేలు, వాహనాల విషయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సంయమనంతో వ్యవహరించాలని తెలిపారు. యువత అత్యుత్సాహానికి దూరంగా ఉండాలని సూచించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలను పాటించాలని, నిమజ్జన మార్గాల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లు, భద్రతా ఏర్పాట్లను ప్రజలు గౌరవించాలని . నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని, గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ముగించాలని ఎస్సై సనత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

## ఇంటి నుంచి యువతిఅదృశ్యం

•హనుమకొండ జిల్లా



భీమదేవరపల్లి/ సెప్టెంబరు 22/ అక్షరం న్యూస్:-

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన 19 ఏళ్ల యువతి బొమ్మిశెట్టి సౌజన్య అదృశ్యమైన ఘటనపై ముల్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి స్వప్న, కుమార్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో కుటుంబ సభ్యులంతా భోజనం చేసి ఇంట్లో నిద్రించారు.అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో స్వప్న నిద్రలేచి చూడగా పెద్ద కుమార్తె సౌజన్య ఇంట్లో కనిపించలేదు. దీంతో తల్లిదండ్రులు చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల ఇళ్ల వద్ద వెతికారు. ఫోన్ ద్వారా బంధువులను సంప్రదించినప్పటికీ సౌజన్య ఆచూకీ లభించలేదు. దీంతో స్వప్న ముల్కనూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి యువతి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## జపాన్ భయపెట్టినా భారత్‌దే విజయం

ఆసియా క్రీడల్లో మెన్స్ క్రికెట్ పోటీల ఆరంభానికి ముందు వరల్డ్ చాంపియన్ టీమిండియాను పసికూన జపాన్ భయపెట్టింది. స్నేహపూర్వక పోటీ కాస్తా నరాలు తెగే ఉత్కంఠ నడుమ ముగిసింది. ఇరుజట్ల మధ్య మంగళవారం జరిగిన పోరులో ఆ జట్టు శ్రేయస్ అయ్యర్ సేనను ఓడించినంత పనిచేసినా అనుభవలేమితో పరాభవం వైపు నిలిచింది. వర్షం కారణంగా ఐదు ఓవర్లు మాత్రమే సాధ్యమైన ఆటలో మెన్ ఇన్ బ్లూ నిర్దేశించిన 33 పరుగుల ఛేదనలో జపాన్ 30/3 చేసి పోరాడి ఓడింది.మొదట టాస్ గెలిచి బ్యాటింగ్‌కు వచ్చిన టీమిండియా 5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 32 పరుగులే చేయగల్గింది. టాప్-3 బ్యాటర్లు, ప్రపంచ టీ20 ర్యాంకింగ్స్‌లో 1, 2వ స్థానాల్లో ఉన్న ఇషాన్ కిషన్ (3) విఫలమవగా అభిషేక్ శర్మ డకౌట్ అయ్యాడు. సంజూ శాంసన్ (9)దీ అదే కథ. కానీ కెప్టెన్ శ్రేయస్ (12 బంతుల్లో 16, 1 ఫోర్) రెండంకెల స్కోరు చేశాడు. భారత ఇన్నింగ్స్‌లో రెండంటే రెండే ఫోర్లు నమోదయ్యాయి. స్వల్ప ఛేదనలో జపాన్.. వాషింగ్టన్ (2/13), అక్షర్ పటేల్ (0/7) స్పిన్ మాయతో 30/3కే పరిమితమైంది. జపాన్ సారథి కెండెల్ కడోవాకి (12), బెంజిమిన్ (9) గెలుపు కోసం పోరాడినా సఫలం కాలేకపోయారు. టీ20ల్లో భారత్‌కు ఇది 200వ విజయం. 2006లో సౌతాఫ్రికాపై మొదటి విజయం నమోదుచేసిన మెన్ ఇన్ బ్లూ.. ఈ ఘతన సాధించిన తొలి జట్టుగా రికార్డులకెక్కింది.

## ఓసీఏ అబ్జర్వర్‌గా రవికాంత్ రెడ్డి

హైదరాబాద్, జపాన్‌లో జరుగుతున్న 20వ ఆసియా క్రీడల్లో ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) అబ్జర్వర్‌గా తెలంగాణ స్పోర్ట్స్ కమిటీ సభ్యుడు, అర్జున అవార్డు గ్రహీత వి. రవికాంత్ రెడ్డి నియమితులయ్యారు. భారత క్రీడారంగానికి ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా ఓసీఏ ఈ కీలక బాధ్యతలు అప్పగించింది.

## అక్టోబర్ 1న ఐఎల్‌టీ20 వేలం.. రూల్స్ ఇవే..!

ఇంటర్నేషనల్ టీ20 లీగ్ వేలానికి సమయం దగ్గరపడింది. అక్టోబర్ 1వ తేదీన దుబాయ్‌లో ఆక్షన్ జరుగనుంది. ఐసీసీ అకాడమీ ఇండోర్ ఫెసిలిటీలో నిర్వహించనున్న వేలంలో 20 దేశాలకు చెందిన ఆటగాళ్లు పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే.. ఈసారి ఎనిమిది వందలకు పైగా క్రికెటర్లు రిజిష్టరవ్వగా.. వడబోత అనంతరం రెండొందల మంది మాత్రమే వేలంలో నిలిచారని నిర్వాహకులు వెల్లడించారు.దుబాయ్ వేదికగా ఐఎల్‌టీ20 వేలం జరుగుంది. అక్టోబర్ 1వ తేదీన అక్కడి ఐసీసీ అకాడమీ ఇండోర్ ఫెసిలిటీలో ఆక్షన్ ఉండనుంది. వేలానికి మరో తొమ్మిది రోజులే ఉండడంతో.. ప్రతి ఫ్రాంచైజీ వద్ద ఎంత డబ్బుంది? ఎంత మంది క్రికెటర్లు వేలంలో ఉన్నారు? ఎన్ని స్లాట్లు ఖాళీగా ఉన్నాయి? అనేవి కీలకంగా మారాయి. ఈసారి ప్రతి ఫ్రాంచైజీ 13 లక్షల అమెరికన్ డాలర్లు(భారతీయ కరెన్సీలో రూ.12.42 కోట్లు) ఖర్చు చేయనుంది. అయితే.. రిటెన్షన్‌కు దాదాపు రూర.6 కోట్లు పోగా.. మిగతా ఆరు కోట్లలో అవసరమై ఆటగాళ్లను కొనేందుకు సిద్ధమవుతున్నాయి ఫ్రాంచైజీలు.

### కనీసం 18 మంది

ఐఎల్‌టీ20 సీజన్ 2026 వేలం కోసం క్రికెటర్లు జులై -- సెప్టెంబర్ మధ్య పేర్లు నమోదు చేసుకున్నారు. వేలం అనంతరం ప్రతి జట్టులో కనీసం 18 మంది.. గరిష్టంగా 23 మంది ప్లేయర్లు ఉండాలి.

# బ్లడ్ బ్యాంక్‌పై ఆరోపణలు.. తొలిసారి స్పందించిన చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి సాధారణంగా తనపై వచ్చే విమర్శలు, ఆరోపణలపై బహిరంగంగా స్పందించేందుకు పెద్దగా ఆసక్తి చూపించరు. ఎలాంటి వివాదం ఎదురైనా సంయమనంతో వ్యవహరిస్తూ తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతుంటారు. అయితే తాజాగా జరిగిన మెగా యూత్ ఫోర్స్ అభిమానుల సమావేశంలో మాత్రం తన మనసులోని బాధను అభిమానులతో పంచుకున్నారు. ముఖ్యంగా చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌పై కొంతకాలంగా వస్తున్న ఆరోపణలపై ఆయన నేరుగా స్పందించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తన సినీ జీవితంలో ఎన్నో విమర్శలు, అవమానాలు ఎదుర్కొన్నానని చిరంజీవి ఈ సందర్భంగా పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనపై ఎలాంటి విమర్శలు వచ్చినా వాటిని పెద్దగా పట్టించుకోనని, అయితే సమాజానికి ఉపయోగప డాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సేవా కార్యక్రమాలపై తప్పుడు ప్రచారం జరగడం మాత్రం తనను బాధిస్తుందని ఆయన అన్నారు. తన బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తాన్ని విక్రయిస్తున్నారంటూ కొందరు చేస్తున్న ప్రచారంపై చిరంజీవి తీవ్రంగా స్పందించారు. ఇలాంటి ఆరోపణలు పూర్తిగా అర్థరహితమని ఆయన స్పష్టం చేశారు. తాను సినిమాల్లో సంపాదించే పారితోషికంతో సమానమైన మొత్తాన్ని రక్తాన్ని విక్రయించడం ద్వారా సంపాదించాలంటే ఎన్ని రక్తపు ప్యాకెట్లు విక్రయించాల్సి ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలని కామెంట్ చేశారు. ఏదైనా ఆరోపణ చేసే ముందు కనీసం వాస్తవాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. తప్పుడు ప్రచారం వల్ల సేవా కార్యక్రమాల ఉద్దేశం దెబ్బతినడంతో పాటు, రక్తదానం చేయడానికి ముందుకొచ్చే వారిలో కూడా అపోహలు ఏర్పడే అవకాశం ఉందని ఆయన మాటల ద్వారా స్పష్టమైంది. చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌ను ఎలాంటి విరాళాలపై ఆధారపడకుండా తన సొంత సంపాదనతోనే నిర్వహిస్తున్నానని చిరంజీవి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయం అందించేందుకు ఈ సంస్థ పనిచేస్తోందని చెప్పారు. ఈ సేవా కార్యక్రమం కొనసాగడంలో మెగా అభిమానుల పాత్ర కూడా ఎంతో కీలకమని చిరంజీవి పేర్కొన్నారు. అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం వల్లే అవసరమైన వారికి రక్తాన్ని అందించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో అభిమానులు ముందుండటం తనకు ఎంతో గర్వకారణమని అన్నారు. తనపై వ్యక్తిగతంగా ఎన్ని విమర్శలు వచ్చినా వాటిని భరించగలనని చిరంజీవి అన్నారు. అయితే సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను కూడా రాజకీయాలు, వ్యక్తిగత విమర్శలతో ముడిపెట్టడం మాత్రం బాధ కలిగిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

సమాజానికి ఏదైనా మంచి చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమాలపై అపోహలు సృష్టించడం వల్ల వాటి అసలు ఉద్దేశం ప్రజలకు చేరకుండా పోయే అవకాశం ఉంటుందని చిరంజీవి వ్యాఖ్యల ద్వారా తెలుస్తోంది. అందుకే ఈసారి అభిమానుల సమక్షంలో తన మనసులోని బాధను పంచుకున్నట్లు ఆయన మాటలు స్పష్టం చేస్తున్నాయి. చిరంజీవి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం అభిమానుల్లోనూ, సామాజిక మాధ్యమాల్లోనూ చర్చకు దారితీశాయి. సాధారణంగా విమర్శలకు స్పందించకుండా ముందుకు సాగే చిరంజీవి.. ఈసారి మాత్రం బ్లడ్ బ్యాంక్‌పై వస్తున్న ఆరోపణలకు వివరణ ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన సేవా కార్యక్రమాల వెనుక ఉన్న ఉద్దేశాన్ని, అభిమానుల సహకారాన్ని వివరిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఈ సమావేశంలో ప్రత్యేకంగా నిలిచాయి.

## 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కారం స్వీకరించిన అనంత్ నాగ్..!

సుప్రసిద్ధ నటుడు అనంత్ నాగ్ ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఎక్తా నగర్‌లో మంగళవారం కన్నులపండువగా జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆహుతుల కరతాళ ధ్వనుల మధ్య ఆయన సగర్వంగా ఈ పురస్కారాన్ని తీసుకున్నారు.

విలక్షణ పాత్రలతో మెప్పించిన అనంత్ నాగ్ మంగళవారం దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్నారు. సినిమాలు, టీవీ రంగంలో ఏడు దశాబ్దాలకుపైగా విశేష సేవలకుగానూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. గుజరాత్, ఎక్తానగర్‌లో జరిగిన 72వ జాతీయ సినీ అవార్డుల ప్రదానోత్సవంలో అనంత్ నాగ్‌కు ముర్ము ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ఇచ్చారు. నట దిగ్గజమైన ఆయన అవార్డు తీసుకుంటుండగా ఆహుతులందరూ లేచి నిలబడి చప్పట్లు కొట్టారు.

తద్వారా డాక్టర్ రాజ్‌కుమర్ అనంతరం దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్న రెండో కన్నడ నటుడిగా గుర్తింపు సాధించారీ వెటరన్. దివంగత రాజ్‌కుమార్ 1995లో ఈ అవార్డు అందుకున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో విశేష సేవలందించిన వారిని దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం వరిస్తుంది. 1969 నుంచి పలువురు సినీ దిగ్గజాలు ఈ అవార్డు స్వీకరించారు. 2024 సంవత్సరానికిగానూ అనంత్‌నాగ్‌కు ఈ గౌరవం లభించింది. 'గౌరవనీయులం దరూ విచ్చేసిన ఈ వేడుక గొప్పదనాన్ని నేను అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నా. ఈ రోజు మీ అందరి సమక్షంలో ఉన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఒక నటుడిగా మీరంతా నా ప్రదర్శనను చూశా. కొన్ని అద్భుతమైన పాత్రలను చూశారు. నాకు 12 ఏళ్లు వచ్చేంత వరకూ ఆశ్రమంలో పెరిగా. తొలుత నాకు ఓ నాటకంలో అవకాశం వచ్చింది. ఈ అవార్డు నా ఒక్కడి సొత్తు కాదు. నిర్మాతలు, దర్శకులు, అసోసియేటెడ్ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు అందరికీ ఇది చెందుతుంది. దశాబ్దాలుగా నా పాత్రలను హృదయాల్లో దాచుకున్న లక్షలాదిమందికి ఈ పురస్కారం దక్కుతుంది. నా ప్రసంగాన్ని ముగించే ముందు శంకరాచార్య సూక్తి చెబుతా. వందే మాతరం. ఈ గొప్పదేశం నా జన్మ భూమి. కర్నాటక నా కర్మభూమి. భారత్ అనేది నా ధర్మభూమి' అని పేర్కొన్న అనంత్ నాగ్ 1970ల్లోనే సినిమాల్లోకి వచ్చారు. 1973లో 'సంకల్ప' అనే కన్నడ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఆయన.. 'అంకుర్' చిత్రంలో నటించారు. కేజీఎఫ్ : చాప్టర్ 1లో ప్రసిద్ధ జర్నలిస్టుగా, కథకు మూల రచయితగా మెప్పించిన అనంత్‌నాగ్.. కామెడీ ఎంటర్‌టైనర్ 'భీష్మ' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు.

# ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణం

- పసిడి కాంతులు పంచిన మహిళల క్రికెట్ జట్టు
- బ్యాడ్మింటన్, వుషూలో పతకాలు ఖాయం

హర్మన్‌ప్రీత్ కౌర్ సేన సత్తాచాటడంతో ఆసియా క్రీడల తాజా ఎడిషన్‌లో భారత్ స్వర్ణ కాంక్ష తీరింది. తొలి రెండ్రోజుల పాటు షూటర్లు రజత మెరుపులు మెరిపించగా.. ఒకరిద్దరు పసిడికి చేరువగా వచ్చినా దక్కని బంగారం.. అమ్మాయిల ఆటకు ఫిదా అయి వారి చెంతకు చేరింది. రెండు రోజులూ పతక గురి పెట్టిన షూటర్లకు మూడో రోజు నిరాశే ఎదురైంది. వుషూతో పాటు బ్యాడ్మింటన్‌లో అబ్బాయిల జట్టు సెమీస్ చేరి పతకం ఖాయం చేసుకోగా అమ్మాయిలు క్వార్టర్స్‌లోనే నిష్క్రమించారు. హాకీలో భారత జైత్రయాత్ర కొనసాగుతుం డగా టేబుల్ టెన్నిస్ జట్ల కథ క్వార్టర్స్‌లోనే ముగిసింది.

నగోయా: భారత మహిళల క్రికెట్ జట్టు ఆసియా క్రీడల్లో దేశానికి తొలి పసిడి పతకాన్ని అందించింది. గత ఎడిషన్‌లోనూ స్వర్ణం గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన మరోసారి అదే ప్రదర్శనను పునరావృతం చేస్తూ ఫైనల్‌లో శ్రీలంకపై భారీ విజయం సాధించి వరుసగా రెండో పసిడి పతకాన్ని ముద్దాడింది. నిషిన్ వేదికగా జరిగిన ఫైనల్‌లో ఉమెన్ ఇన్ బ్లూ.. 147 పరుగుల తేడాతో లంకను ఓడించి ఆసియాడ్‌లో తమకు తిరుగులేదని మరోసారి నిరూపించింది. లంకకు రజతం దక్కగా కాంస్యం కోసం జరిగిన పోరులో పాకిస్థాన్.. బంగ్లాదేశ్‌పై 31 పరుగుల తేడాతో గెలిచి పతకాన్ని నెగ్గింది.

### మంధాన, రిచా ధనాధన్

ఫైనల్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. స్మృతి మంధాన (45 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్స్‌లతో 79), రిచా ఘోష్ (22 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 49 నాటౌట్), ఓపెనర్ షెఫాలీ వర్మ (29 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 48) ధనాధన్ ఆటతో నిర్ణీత 20 ఓవర్లకు 3 వికెట్లే కోల్పోయి 216 పరుగుల రికార్డు స్కోరు చేసింది. ఓపెనర్లు షెఫాలీ, స్మృతి పది ఓవర్లలోనే తొలి వికెట్‌కు 99 పరుగులు జోడించి బలమైన పునాది వేశారు. 30 బంతుల్లోనే ఫిఫ్టీ బాదిన మంధాన తన కెరీర్‌లో 37వ అర్ధ శతకాన్ని పూర్తిచేసింది. తద్వారా ఆమె మహిళల క్రికెట్‌లో 11 వేల పరుగుల మార్కును అధిగమించిన తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కింది. షెఫాలీ, స్మృతి నిష్క్రమించినా ఆఖర్లో రిచా ఫోర్లు, సిక్స్‌లతో రెచ్చిపోయి భారత్‌కు భారీ స్కోరును అందించింది. లక్ష్యఛేదనలో లంక 15.4 ఓవర్లు ఆడి 69 పరుగులకే ఆలౌట్ అయింది. దీప్తి శర్మ (3/6), శ్రేయాంక (2/9), శ్రీచరణి (2/13), షెఫాలీ వర్మ (2/3) స్పిన్ మాయకు ఆ జట్టు కుదేలైంది. కెప్టెన్ చమారి ఆటపట్టు (29) టాప్ స్కోరర్.

### అబ్బాయిలకు పతకం ఖాయం

బ్యాడ్మింటన్‌లో భారత పురుషుల జట్టు సెమీస్ చేరి దేశానికి మరో పతకాన్ని ఖాయం చేసింది. గత ఎడిషన్‌లో రజతం గెలిచిన అబ్బాయిలు.. తాజాగా క్వార్టర్స్‌లో 3-0తో జపాన్‌పై గెలిచి సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. లక్ష్యసేన్, సాత్విక్-చిరాగ్ ద్వయంతో పాటు అయూశ్ శెట్టి ఆతిథ్య షట్లర్లను ఓడించారు. మొదట లక్ష్య 11-21, 21-5, 21-19తో ప్రపంచ ఏడో ర్యాంకర్ నరకొరకు షాక్ ఇచ్చాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో స్కోర్లు 14-19 వద్ద ఉండగా వరుసగా ఏడు పాయింట్లు సాధించిన లక్ష్య.. గేమ్‌తో పాటు జట్టును 1-0 ఆధిక్యంలోకి తెచ్చాడు. అనంతరం డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్ 21-18, 24-22తో టకురొ-కొబయాషి ద్వయాన్ని ఓడించింది.

రెండో సింగిల్స్‌లో ఆయుశ్ 21-10, 21-19తో కొకి వతనబెపై నెగ్గడంతో భారత్ సెమీస్‌కు దూసుకెళ్లింది. అయితే మహిళల జట్టు మాత్రం 1-3తో జపాన్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. సింధు 23-21, 18-21, 6-21తో అకానె యమగుచి చేతిలో పోరాడి ఓడింది. ఉన్నతి సైతం 16-21, 18-21తో మియజకీ జోరు ముందు నిలువలేకపోయింది. డబుల్స్‌లో ట్రీసా-గాయత్రి జోడీ 21-17, 21-16తో ఫుకుషిమా-మసుమొటొ ద్వయాన్ని ఓడించి ఆశలు రేపినా మూడో సింగిల్స్‌లో తన్వి 12-21, 10-21తో ఒకుహార చేతిలో ఓటమిపాలైంది.

### టీటీ జట్ల కథ ముగిసె..

టేబుల్ టెన్నిస్‌లో భారత జట్ల కథ ముగిసింది. మహిళల జట్టు ప్రిక్వార్టర్స్‌లో 3-2తో థాయ్‌లాండ్‌ను ఓడించినా క్వార్టర్స్‌లో 0-3తో ఉత్తర కొరియా చేతిలో ఓటమిపాలైంది. మొదట ఆకుల శ్రీజను 0-3తో కిమ్ కుమ్ యాంగ్ ఓడించగా రెండో సింగిల్స్‌లో గ్యాంగ్ అదే ఫలితంతో యశస్వినిని చిత్తుచేసింది. తప్పక గెలవాల్సిన పోరులో దివ్య చిటాలె కూడా 0-3తో సు యాంగ్ ముందు తలవంచడంతో అమ్మాయిల పతక ఆశలకు బ్రేక్ పడింది.






Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609